క్లుప్తంగా

బస్టాండ్ నిర్మించాలని అధికారులకు వినతి

అర్వపల్లి : వ్యాపార పరంగా అభివృద్ధి చెందుతూ రెండు జాతీయ రహదారులకు ప్రధాన కూడలైన అర్వపల్లి వైజంక్షన్‌లో బస్టాండ్‌ను నిర్మించి ప్రజల ఇబ్బందులు తీర్చాలని కోరుతూ గురువారం ఎంసీపీఐయూ తుంగతుర్తి డివిజన్ ఇన్‌చార్జ్ ఈదరు వీరపాపయ్య కలెక్టర్ వెంకటరావు, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌కు వినతిపత్రాలు పంపారు. ఈ సందర్భంగా మాట్లాడారు. స్థానిక జంక్షన్‌లో బస్టాండ్‌లేక ప్రయాణికులు ఎండలో ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. జంక్షన్‌లో టాయిలెట్లు కూడా లేవని తెలిపారు. వర్షాలు పడినప్పుడు వర్షపు నీరు జంక్షన్‌లో నిలిచిపోయి మడుగులా మారుతుందని తెలిపారు. అధికారులు స్పందించి జంక్షన్‌లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

టీఎస్ ఆర్టీసీ సేవకుడు ముత్తయ్య మృతి


ముత్తయ్య (ఫైల్)

తుంగతుర్తి : టీఎస్ ఆర్టీసీ సేవకుడు మంగళిపెల్లి ముత్తయ్య(75)గుండెపోటుతో గురువారం మృతి చెందాడు. ఈయన గత 24 సంవత్సరాలుగా మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ఎలాంటి జీత భత్యాలు లేకుండా తన సేవలను ఆర్టీసీకి అందించారు. చివరి శ్వాస సైతం ఆర్టీసీ బస్టాండ్‌లోనే విడిచాడు. ఆయన సేవలను గుర్తించి ఆర్టీసీ అధికారులు, జిల్లా అధికారులు ఆర్థిక సాయం అందించాలని గ్రామస్తులు, మృతుడి కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

16నుంచి గాలికుంటు నివారణ టీకాలు

ఆత్మకూర్(ఎస్) : పశువైద్య, పశు సంవర్థక శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా అందించే గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి వై.వేణుగోపాల్‌రావు గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16 నుంచి ఏప్రిల్ 14 వరకు మండలంలోని గ్రామాల్లో బర్రెలకు, ఆవులకు, ఎద్దులకు ఉచితంగా టీకాలు వేయనున్నట్లు ఆయన తెలిపారు.

ఎస్ఐకి ఫిర్యాదు

నూతనకల్ : మాచనపల్లి ప్రాథమిక పాఠశాలలో గుర్తు తెలియని వ్యక్తులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడ్డారని ప్రధానోపాధ్యాయుడు మేడిపల్లి శ్రీనివాస్ తెలిపారు. బుధవారం రాత్రి పాఠశాల వరండాలో మద్యం సీసాలు, తినుబండారాలు పడవేసి అపరిశుభ్రం చేశారని తెలిపారు. ఈ విషయమై ఎస్ఐకి ఫిర్యాదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

ఆశ కార్యకర్తగా అవకాశం కల్పించాలని వినతి


డీఎంహెచ్ఓకు వినతిపత్రం అందజేస్తున్న మృతురాలి కుమార్తె శిరీషా

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలం కోడూరుకు చెందిన ఆశ కార్యకర్త గంట యల్లమ్మ ఇటీవల తిమ్మాపురం శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందింది. దీంతో మృతురాలి కుమార్తె గంట శిరీష గురువారం సూర్యాపేటలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోట చలంను కలిసి తన తల్లి చేసే ఆశ కార్యకర్త పోస్టును తనకు ఇవ్వాలని వినతిపత్రం అందజేశారు. అయితే విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని డీఎంహెచ్ఓ తెలిపినట్లు ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏఎన్ఎం అనంతుల సరస్వతి, మృతురాలి కుమారుడు గంట మహేష్ పాల్గొన్నారు.

అన్నివర్గాల సంక్షేమానికి కృషి


అర్వపల్లిలో కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సామేల్


తిరుమలగిరి : అదనపు తరగతి గదులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

అర్వపల్లి : అన్ని వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తోందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. అర్వపల్లిలోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం జాజిరెడ్డిగూడెం, నాగారం మండలాల లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అలాగే స్థానిక జెడ్పీహెచ్ఎస్‌లో రూ.27లక్షలతో నిర్మించనున్న అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, తహసీల్దార్లు జక్కర్తి శ్రీనివాసులు, బ్రహ్మయ్య, ఎంపీడీఓ డి.సందీప్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ రామరాజు జలంధర్‌రావు, గిర్దావర్‌లు కరుణాకర్, వెంకట్‌రెడ్డి, ఎంఈఓ బాలునాయక్, హెచ్ఎం చిగుర్ల నర్సయ్య, పంచాయతీ కార్యదర్శి నెహ్రూనాయక్, మాజీ సర్పంచ్‌లు జీడి వీరస్వామి, పాలెల్లి సురేష్, బైరబోయిన సైదులు, మహరాజు, అలువాల వెంకటస్వామి, దిర్శనపు కృష్ణమూర్తి, వేములకొండ ఉప్పలయ్య, కోటిప్రసాద్, సంపత్, ఎల్.విజయ్, ఉపేందర్, ఉపాధ్యాయులు, వివిధ శాఖల సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పనులు పూర్తి చేయించాలని వినతి

జాజిరెడ్డిగూడెంలో అసంపూర్తిగా నిలిచిపోయిన ఎస్సీ మాల కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ పనులను వెంటనే పూర్తిచేయించాలని గురువారం అర్వపల్లిలో ఎమ్మెల్యే మందుల సామేల్‌కు మాల కులస్తులు వినతిపత్రం అందజేశారు. ఈ హాల్ చుట్టూ ప్రహరీ నిర్మించాలని, శ్మశానవాటికను పూర్తిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెంటాల కరుణకుమార్, బైరిక నరేష్, గండమళ్ల ఎల్లేష్, మాల కులస్తులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో విద్యకు అధిక ప్రాధాన్యం

తిరుమలగిరి : రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తోందని తుంగతుర్తి శాసన సభ్యుడు మందుల సామేల్ అన్నారు. గురువారం అనంతారం మోడల్ స్కూల్‌లో రూ.13.5 లక్షలతో అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఐ.శాంతయ్య, పాఠశాల ప్రిన్సిపాల్ వేముల బాలరాజు, వై.నరేష్, మూల రవీందర్‌రెడ్డి, సుంకరి జనార్దన్, బత్తుల శ్రీనివాస్, రాపాక సోమేష్, వీరేష్, జమ్మిలాల్ పాల్గొన్నారు.

అదనపు తరగతి గదుల పనులు ప్రారంభం


నూతనకల్ : పెద నెమిలలలో అదనపు తరగతి గదుల పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

నూతనకల్ : ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి విద్యకు అధిక ప్రాధాన్యం కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. గురువారం పెద నెమిల జిల్లా పరిషత్, దిర్శనపల్లి ప్రాథమిక పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, ప్రహరీ నిర్మాణాలను ప్రారంభించారు. ఎస్‌డీఎఫ్ నిధులు రూ. 32లక్షల వ్యయంతో పెద నెమిల, దిర్శనపల్లిలో రూ. 22లక్షల వ్యయంతో చేపట్టిన నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించడం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, జెన్నారెడ్డి వివేక్‌రెడ్డి, ఎంపీటీసీ చురుకంటి జానకమ్మ, ఎంఈఓ రాములు నాయక్, యాస ఎల్లారెడ్డి, సజ్జనాయక్, మరాటి రామస్వామి, రాచకొండ అయోధ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మత్స్యశాఖ అధికారిని సస్పెండ్ చేయాలి


కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న సొసైటీ సభ్యులు

దురాజ్‌పల్లి : ఎలాంటి తీర్మానం లేకుండా గ్రామానికి సంబంధం లేని వ్యక్తులకు మత్స్య సహకార సొసైటీలో సభ్యత్వాలు కల్పించిన జిల్లా మత్స్యశాఖ అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం కలెక్టరేట్ ఎదుట రామారం ఊర చెరువు మత్స్య సహకార సొసైటీ సభ్యులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా సొసైటీ సభ్యులు మాట్లాడారు. రామారం గ్రామానికి సంబంధం లేని వ్యక్తులకు ఆధార్‌లో మార్పులు చేసి స్థానిక సొసైటీలో సభ్యత్వాలు కల్పించారని ఆరోపించారు. సొసైటీలో గ్రామానికి చెందిన మూడు కుటుంబాలకు మాత్రమే సభ్యులుగా అర్హత ఉందని, మిగిలిన వారికి ఎలాంటి సంబంధం లేదన్నారు. దీనిపై మత్స్యశాఖ అధికారిని ప్రశ్నిస్తే అడగడానికి మీరెవరు అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని వారు తెలిపారు. జిల్లా కలెక్టర్ స్పందించి సొసైటీలోని అక్రమ సభ్యత్వాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బొల్లం నాగయ్య, మల్లేశ్, రాములు, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

మార్క్సిజంతోనే దోపిడీ లేని సమాజం


చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

దురాజ్‌పల్లి : మార్క్సిజం ద్వారానే దోపిడీ, పీడిత రహిత సమాజాన్ని సాధించగలమని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. గురువారం కారల్ మార్క్స్ 141వ వర్ధంతి సందర్భంగా సీపీఎం జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సమాజంలో దోపిడీపై పోరాటం చేయడానికి వర్గ పోరాటాలే ముఖ్యమని చెప్పిన మహానాయకుడు కారల్ మార్క్స్ అని అన్నారు. నేటి పెట్టుబడిదారీ విధానంలో ప్రపంచమంతా సంక్షోభాలు అలుముకున్న దశలో కారల్ మార్క్స్ రచించిన రచనలే పరిష్కార మార్గం చూపుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయ సాధనకు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, కోట గోపి, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దండా వెంకటరెడ్డి, వేల్పుల వెంకన్న, చినపంగి నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

సమ్మేళనం కరపత్రాల ఆవిష్కరణ

భానుపురి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని తెలంగాణ మాదిగ జేఏసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొండమీది గోవిందరావు అన్నారు. ఈ నెల 16న జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్‌లో జరిగే మాదిగల సమ్మేళనం కరపత్రాలను గురువారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఎన్నికల ముందు కేంద్రంలోని బీజేపీ మాయమాటలు చెప్పి మాదిగలను మోసం చేసిందన్నారు. వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ ప్రకటన ఏమైందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కందుల నాగరాజు, జిల్లా యువజన అధ్యక్షుడు బొజ్జ సంజయ్, మామిడి శంకర్, మామిడి శ్రవణ్, పడిసిరి వెంకట్, ప్రవీణ్, వల్లాస్ శంకర్, వలపట్ల రవి, రఘు, ఎనీష్, భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్


వాహనాలను పట్టుకున్న ఎస్ఐ సాయిరాం

సూర్యాపేట క్రైం : జిల్లా కేంద్రంలోని 60ఫీట్ల రోడ్డులో పట్టణ, ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక నజర్ పెట్టారు. గురువారం సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి రాష్, త్రిబుల్ డ్రైవింగ్ చేస్తున్న పలువురు యువకులను విచారించారు. సరైన కాగితాలు, లైసెన్స్ లేని వాహనదారులను పట్టుకుని, వాహనాలను స్టేషన్‌కు తరలించారు. వారికి ట్రాఫిక్ ఎస్ఐ కౌన్సిలింగ్ నిర్వహించారు.

ఆకతాయిలకు కౌన్సెలింగ్

జిల్లా కేంద్రంలోని విద్యానగర్, 60ఫీట్ల రోడ్డులో గురువారం షీ టీమ్ పోలీసు సిబ్బంది స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. షీ టీమ్ ఎస్ఐ ప్రవీణ్ మాట్లాడారు. విద్యాసంస్థలు ఉన్న ప్రాంతంలో ద్విచక్ర వాహనాలను అస్తవ్యస్తంగా నడుపుతూ ఇతరులకు ఇబ్బందులు కలిగిస్తున్న ఆకతాయిలను ఆధీనంలోకి తీసుకొని కౌన్సెలింగ్ నిర్వహించినట్లు తెలిపారు.

గౌడలకు ప్రాధాన్యతనిచ్చే పార్టీలకే మద్దతు


సమావేశంలో పాల్గొన్న నాయకులు

ఆత్మకూర్(ఎస్) : పార్లమెంట్ ఎన్నికల్లో గౌడలకు రాజకీయ ప్రాధాన్యం ఇచ్చిన పార్టీలకే మద్దతు ఇవ్వాలని గౌడ జన హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎలికట్టె విజయకుమార్ పిలుపునిచ్చారు. గురువారం నెమ్మికల్‌లో గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు జనాభా దామాషా ప్రకారం సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కారింగుల శ్రీనివాస్ గౌడ్, జైగౌడ్ రాష్ట్ర అధ్యక్షుడు బూర మల్సూర్ గౌడ్, గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిక్కి బుచ్చయ్య గౌడ్, నారాయణ గౌడ్, దంతూరి సోమన్నగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లుగౌడ్, రామ్మూర్తిగౌడ్, సైదులుగౌడ్, జలగం మల్లేష్‌గౌడ్, ఆత్మకూర్ మండల అధ్యక్షుడు భిక్షంగౌడ్, మారగాని మారయ్య, సతీష్, తిరుమలేష్‌గౌడ్, లింగయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సూర్యనారాయణస్వామి కల్యాణం


కల్యాణోత్సవంలో పాల్గొన్న నిర్వాహకులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురంలోని అఖండజ్యోతి స్వరూప సూర్యనారాయణస్వామి క్షేత్రం ఐదవ వార్షికోత్సవం సందర్భంగా గురువారం స్వామి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున ఉషాపద్మిని ఛాయ సమేత సూర్యనారాయణస్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం క్షేత్రంలో సుప్రభాత సేవ, విశేషాభిషేకాలు నిర్వహించారు. అలాగే సౌరహోమం జరిపారు. అనంతరం ఉషాపద్మిని ఛాయ సమేత సూర్యనారాయణస్వామి కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూర్యక్షేత్ర వ్యవస్థాపకుడు, సౌర ఆరాధకుడు జనార్దన్‌స్వామి, నిర్వాహకులు గణపురం నరేష్, బీరవోలు ఇంద్రారెడ్డి, అర్చకులు మిర్యాల రామశర్మ, వేణుగోపాలశర్మ, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం


తిరుమలగిరి : వెలిశాలలో స్వపరిపాలన వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు


పెన్‌పహాడ్ : సింగారెడ్డిపాలెంలో..

తిరుమలగిరి : వెలిశాల గ్రామంలోని శ్రీ సాయి ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రజా ప్రతినిధులుగా, అధికారులుగా, ఉపాధ్యాయులుగా వివిధ పాత్రలను పోషించి అలరించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆ పాఠశాల సిబ్బంది బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పొన్నం వెంకట్‌నారాయణ, ప్రధానోపాధ్యాయుడు యాదగిరి, ఉపాధ్యాయులు అబ్బాస్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

నసీంపేట ప్రాథమికోన్నత పాఠశాలలో..

ఆత్మకూర్ (ఎస్) : మండల పరిధిలోని నసీంపేట ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారిగా జి.నిఖిత, మండల విద్యాధికారిగా డి.అను, సర్పంచ్‌గా బి.లోకేష్, ప్రధానోపాధ్యాయులుగా పి.శుభశ్రీలతో పాటు పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా అభినయించి అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బి.ఎమేలియా, ఉపాధ్యాయులు జి.హైమావతి, డి.రఘుపతి, జి. వెంకటయ్య, ఎ.సుధీర్‌కుమార్, ఎల్.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులుగా వ్యవహరించారు. ప్రతిభ కనబరిచిన వారికి ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నకిరేకంటి రవి, ప్రధానోపాధ్యాయుడు నల్లా శ్రీనివాసులు, ఉపాధ్యాయురాలు హైమావతి పాల్గొన్నారు.

నాగారం : శాంతినగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు శైలజ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీరాములు, అంగన్‌వాడీ టీచర్ మంజుల, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


ఆత్మకూర్ (ఎస్) : నసీంపేటలో..


నాగారం : శాంతినగర్‌లో..

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ


తిరుమలగిరి : తాటిపాములలో విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ చేస్తున్న నాయకులు

తిరుమలగిరి : తాటిపాముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు గురువారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. అనంతరం దాత కృష్ణమాచారి ఆధ్వర్యంలో సీనియర్స్ సిటిజన్స్ సంఘం తరఫున విద్యార్థులకు పరీక్ష సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ప్రిన్సిపాల్ వై.నర్సయ్య మాట్లాడారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురి కాకుండా పరీక్షలు రాయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గోవర్ధన్, గోపాల్ కిషన్, హమీద్‌ఖాన్, కృష్ణమాచారి, పాఠశాల హెడ్ మాస్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


పెన్‌పహాడ్ : విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేస్తున్న దాత లచ్చిమళ్ల వెంకన్న

పెన్‌పహాడ్ : విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని టీయూటీఎఫ్ రాష్ట్ర సహాయ అధ్యక్షుడు లచ్చిమల్ల వెంకన్న అన్నారు. గురువారం మండల పరిధిలోని చీదెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు జాతీయ మహనీయుల ఫొటోలు అందించారు. అలాగే విద్యార్థులకు జామెట్రీ బాక్స్‌లు, పెన్నులు, ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జమాలుద్దీన్, రవి, వెంకన్న, నాగరాజు, సంధ్యారాణి, చింత రాంబాబు, పందుల నాగరాజుగౌడ్, గొబ్బి రమేష్, పోతురాజు నరేందర్, చింత సైదులు, గోవర్ధన్ పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం

నూతనకల్ : పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కోసం దాతలు ముందుకు రావడం అభినందనీయమని కస్తూరిబా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ మాధవి అన్నారు. నూతనకల్ మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో సీఆర్టీగా పనిచేస్తున్న హారిక కుటుంబ సభ్యులు సుమారు రూ. లక్షల విలువ చేసే ఎల్ఈడీ టీవీ, సౌండ్ సిస్టమ్, ఫ్యాన్లు, మూత్రశాలల డోర్లు, తదితర వస్తువులను గురువారం ఆ పాఠశాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


నూతనకల్ : సామగ్రి ఇస్తున్న దాతలు

ఒత్తిడికి గురికావొద్దు

తిరుమలగిరి : విద్యార్థులు పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడికి లోనుకావొద్దని, ఆత్మ విశ్వాసంతో పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించాలని మోటివేషనల్ స్పీకర్ కె.సుందర్ కోరారు. గురువారం అనంతారం మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు పర్సనాలిటీ డెవలప్‌మెంట్, కెరీర్ గైడెన్స్, సాఫ్ట్ స్కిల్స్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వేముల బాలరాజు, ఉపాధ్యాయులు జానయ్య తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందించాలి

తిరుమలగిరి : గర్భిణులకు, చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని ఐసీడీఎస్ తుంగతుర్తి ప్రాజెక్టు సీడీపీఓ సాయి గీత కోరారు. గురువారం తొండ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ బీ పడాయి బీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ప్రీప్రైమరీ విద్య ప్రాముఖ్యత, రక్త హీనతపై తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఎండీ.ఖైరూన్నీసా, టీచర్లు మంజుల, అశ్విని, హేమలత తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నాగారం : మాచిరెడ్డిపల్లి గ్రామంలో ఈ నెల 4న నిరుపేద కుటుంబానికి చెందిన కొమ్ము రాజు(30) అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో గురువారం గ్రామస్తులు, ఫ్రెండ్స్ యూత్ అసోషియేషన్ సభ్యులు కలిసి మృతుడి కుటుంబ సభ్యులకు రూ.10వేలను ఆర్థికసాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వడ్డె మధు, మహేష్, సోమశేఖర్, సోమరాజు, వెంకటేష్, ప్రవీణ్, దేవేందర్, లింగరాజు, ప్రభుదాసు, బద్రీ, సురేష్ పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం


తిరుమలగిరిలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బలిజ సంఘం నాయకులు

తిరుమలగిరి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వీర శైవ లింగాయత్ (బలిజ) ఫైనాన్షియల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి గురువారం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం జిల్లా అధ్యక్షుడు సోమరాజు, మండల అధ్యక్షుడు సోమేశ్వర్, ఉపాధ్యక్షుడు సోమరాజు, సోమయ్య, రాజేందర్, ప్రసాద్, అంజయ్య, రవి, రవికిరణ్, వినయ్‌కుమార్, కోటిలింగం తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు నాయకుల హర్షం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల ఆ సంఘం నాయకులు గురువారం స్థానిక తెలంగాణ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, స్థానిక శాసన సభ్యుడు మందుల సామేల్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు సుంకరి జనార్దన్, బత్తుల శ్రీనివాస్, ఎం.జితేందర్, పి.శ్రీనివాస్, నగేష్, సోమనర్సయ్య, సురేష్, భిక్షం, రాజేశ్వర్, వెంకటేశ్వర్లు, ఉపేందర్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు వై.నరేష్, జమ్మిలాల్, హీరూనాయక్, వీరేష్, బాలకృష్ణ పాల్గొన్నారు.

తుంగతుర్తి : రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షణీయమని రెడ్డి జాగృతి నాయకుడు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారు అన్నారంలో రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి మాట్లాడారు. రెడ్డి కార్పొరేషన్‌ను రూ.5వేల కోట్లతో ఏర్పాటు చేసి నిరుపేద రెడ్లు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూడాలని అన్నారు. కార్యక్రమంలో రెడ్డి జాగృతి నాయకులు వెంకట్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, భూపతిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మధురామ్ రెడ్డి, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షణీయమని మున్నూరుకాపు మహాసభ నియోజకవర్గ నాయకుడు, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు దిర్శనపు కృష్ణమూర్తి అన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు సందర్భంగా గురువారం అర్వపల్లిలో మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో సంబరాలు జరిపారు. ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసరి సోమయ్య, బాకు మల్లయ్య, జెట్టి కరుణాకర్, డాక్టర్ రాజేష్, కేసాని రాహుల్, నల్లగుంట్ల నాగేందర్, డి.శ్రీధర్, దిర్శనపు అరుణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


తిరుమలగిరిలో మున్నూరుకాపు నాయకులు..


తుంగతుర్తి: అన్నారంలో రెడ్డి జాగృతి నాయకులు

కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి


పనులను ప్రారంభిస్తున్న నాయకులు

మద్దిరాల : కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్ అన్నారు. గురువారం కుంటపల్లిలో ఎమ్మెల్యే మందుల సామేల్ సహకారంతో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.5లక్షలతో మంజూరైన సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు కోడి శ్రీశైలం, పంచాయతీ కార్యదర్శి లలిత, శ్రీను, గుండ్ల ఉపేందర్, పొన్నం వెంకన్న, మధు, లింగయ్య, అశోక్, ఎల్లయ్య పాల్గొన్నారు.

బిల్లులు రాక ఇబ్బందులు

పెన్‌పహాడ్ : ప్రభుత్వ పాఠశాలల్లో వంటలు చేసే మధ్యాహ్న భోజన కార్మికులకు నెల నెలా బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ అన్నారు. గురువారం మండలంలోని చీదెళ్ల, గాజులమల్కాపురం, ధర్మాపురం, నూర్జహాన్‌పేట గ్రామాల్లో వారి సమస్యలను తెలుసుకొని మాట్లాడారు. గత ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు రూ.3వేల వేతనం ఇస్తామని చెప్పి ఇవ్వకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు వసతులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం నాయకురాలు సరస్వతి, రంగమ్మ, గోవిందమ్మ, ధనమ్మ, నాగమ్మ, వెంకన్న పాల్గొన్నారు.